

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

బుధవారం | 7 మే 2025

పేజీలు 8



# రాయుడు ఇక లేరు

## టీడీపీ పార్టీలో తీవ్ర విషాదం

- నేడు రాయచోటికి రానున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షులు
- శోక సంద్రంలో కుటుంబ సభ్యులు
- పలువురు నాయకుల సంతాపం

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :**
తెలుగుదేశం పార్టీలో విషాదం చోటు చేసుకుంది. టిడిపి మాజీ ఎంపి, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు (78) మంగళవారం ఉదయం కన్నుమూశారు. రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి అంటే పాలకొండ్రాయుడు, పాలకొండ్రాయుడు అంటే టిడిపి లాంటి నేత కొద్ది కాలంగా తీవ్ర అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ బెంగళూరులోనే ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారు జామున తుది శ్వాస విడిచారు. ఆయన అకాల మరణంతో కుటుంబసభ్యులు శోకసంద్రంలో మిగతా 2లో





ఇక సెలవ్



1946-2025

# యానిమేటర్లకు "వెలుగు"

- పేదసాదల డబ్బులు స్వాహా చేసిన యానిమేటర్లు
- చీకటి అధ్యాయంతో లక్షలాది రూపాయలు దారి మళ్లింపు

**పేదసాదల బతుకుల్లో కాస్త వెలుగు నింపాలని ప్రవేశపెట్టిన "వెలుగు" పథకంలోని డ్వాక్రా యానిమేటర్లు చీకటి అధ్యాయానికి తెర తీసి పేదసాదల డబ్బులతో తమ బతుకుల్లో వెలుగు నింపుకొన్నారు.**

**నందలూరు,మేజర్ న్యూస్:** డ్వాక్రా టోకరా అంటూ ఫిబ్రవరి నెలలో నేటి దినపత్రిక సూర్య పత్రిక అవినీతిపై ప్రచురించిన వార్తలు నేడు అక్షర సత్యాలు అయ్యాయి. వార్త ప్రకటించిన సమయంలో ఏం ఆధారాలు ఉన్నాయని వార్త వేశారని ఎక్కడలేని ప్రదర్శించిన కొందరు ఇప్పుడు అధికారులు చేపడుతున్న విచారణలో ముఖం ఎక్కడ పెట్టుకోవాలో కూడా అర్థం కాని పరిస్థితిలా తయారైంది. మహిళ మండలిలో వి.ఒ.లు గ్రూపు సభ్యులు మధ్య ఆర్థిక లావాదేవీలలో తేడాలు జరిగాయని మండలం ప్రాజెక్ట్ అధికారి సోమవారం మన బ్యాంకుల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు బ్యాంక్ అధికారులతో సమావేశం నిర్వహించి రావలసిన ఇచ్చిన నగదు రావలసిన నగదు పై విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా విఓలు తమ చేతివాదం ప్రదర్శిస్తున్నారని విమర్శలు గుప్పుమన్నాయి. దీనికి పలు కారణాలు ఉన్నాయని చెప్పవచ్చు, కొంతమంది వివోలు గ్రూపులను ఉన్న బ్యాంకులలో కాకుండా కొత్త బ్యాంకులో మార్చడం వల్ల రుణాలు అధిక మొత్తంలో వస్తాయని గ్రూప్ సభ్యులకు తెలిపి వచ్చిన మొత్తంలో కమిటీ ఇవ్వాలని పద్ధతిలో కొత్త బ్యాంకు నుండి రుణాలు ఇప్పించడం జరుగుతుంది. వచ్చినమొత్తంలో ఒక సభ్యురాలికి ఇచ్చేదానికి సమానంగా ఆవి.ఓ. తీసుకుంటుంది తీసుకున్న మొత్తానికి వడ్డీ కానీ అసలుకానీ చెల్లించక గ్రూప్ సభ్యులును తికమకచేసి తీసుకున్న డబ్బులను తిరిగి చెల్లించకుండా ఉండిపోతుంది. మిగతా 2లో



# ఆక్రమణలపై చర్యలు తీసుకోండి సారు..

## -తహసిల్దార్‌కు ఫిర్యాదు

**పుల్లంపేట, మేజర్ న్యూస్:** పుల్లంపేట మండలంలో నిబంధనలకు విరుద్ధంగా ఆన్లైన్లో చేసుకొని ప్రభుత్వ భూములు ఆక్రమిస్తున్నారని ఒక అధ్యాపకుని పై గ్రామస్తులు పుల్లంపేట తాహసిల్దార్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పుల్లంపేట మండలం కొమ్మనవారిపల్లి రెవిన్యూ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన వారి పేరుతో అనేక సర్వే నెంబర్లు ఆన్లైన్ ఉండటం పట్ల గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ విచారణ జరిపి నిబంధనల మేర వ్యవహరించాలని విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ నాయకులు అండదండలతో కొమ్మనవారిపల్లి రెవిన్యూ గ్రామంలో 846-1, 847-1, 849 -1,849/1,849-2,849/2,850-1,850/1, 850-2,850/2 నెంబర్లతో ఒకే కుటుంబంలో అనేకమంది పట్టాలు పొందకుండా ఆన్లైన్లో చేయించుకున్నారని, ఒకే నెంబర్లో డాష్,బార్ వేసుకొని ఆన్లైన్ లో చేయించుకుని, ఇష్టం వచ్చినట్లు ఇతరులకు అమ్మి వేస్తున్నారని కావున వీరిపై చట్టబద్ధంగా విచారించి తగు చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కు విన్నవించారు. ఈ ఫిర్యాదు పై తాహసిల్దార్ స్పందిస్తూ సదరు వ్యక్తులపై విచారించి చర్యలు తీసుకుంటామని, చట్టపరంగా పట్టాలు ఎలా పొందారో విచారిస్తామని తెలియజేశారు.



## రాయుడు ఇక లేరు

**(మొదటి పేజీ తరువాయి)** మునిగిపోయారు. పాలకొండ్రాయుడు మరణ వార్త విన్న వెంటనే రాష్ట్రం లోని పలువురు ప్రముఖ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబుకు చరవాణి ద్వారా తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంతే కాకుండా రాయచోటి నేతలు సంతాపం తెలిపి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన దాదాపు మూడు దశాబ్దాల పాటు రాయచోటిలో కీలక నేతగా సేవలు అందించారు. 1946 జూలై 3న పాలకొండ్రాయుడు రాయచోటి మాసాపేటలో జన్మించారు. ఆయన రాయచోటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణత సాధించారు. రాయుడు 1968 సంవత్సరంలో డిసెంబర్ 3న వివాహం చేసుకున్నారు. పాలకొండ్రాయుడుకు ఇద్దరు కుమారులు బాలసుబ్రమణ్యం, ప్రసాద్ బాబుతో పాటు కుమార్తె ఉన్నారు. ఆయన కుమారులు సుగవాసి ప్రసాద్ బాబు, బాలసుబ్రమణ్యంలు ప్రస్తుతం టీడీపీలో కొనసాగుతున్నారు. అయితే చాలా కాలం నుంచే పాలకొండాయుడు యాక్టివ్ పొలిటిక్స్ కు దూరంగా ఉన్నారు.



**పాలకొండ్రాయుడు పొలిటికల్ కెరీర్:**

పాలకొండ్రాయుడు రాయచోటి ఎమ్మెల్యేగా, ఓసారి రాజంపేట ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. 1978లో రాయచోటి అసెంబ్లీ స్థానానికి తొలి సారిగా జనతా పార్టీ తరపున పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి మహల్ హబీబుల్లా పై విజయం సాధించారు. 1983లో రాయచోటి అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే మహల్ హబీబుల్లా సతీమణి మహల్ షవరున్నిసా పై విజయం సాధించారు. అనంతరం ఎన్టీఆర్ టిడిపి పార్టీ స్థాపించి టిడిపిలోకి ఆహ్వానించడంతో పాల కొండ్రాయుడు టిడిపిలో చేరి 1984 లో రాజంపేట పార్లమెంటు స్థానానికి పోటీచేసి కాంగ్రెస్అభ్యర్థి అన్నయ్యగారి సాయి ప్రతాప్ పై విజయం సాధించారు. అనంతరం 1990లో కాంగ్రెస్ అభ్యర్థి మండిపల్లి నాగిరెడ్డి పై పోటీ చేసి తొలి సారి ఓటమి పాలయ్యారు. 1992లో రాయచోటి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో మండిపల్లి నారాయణ రెడ్డి పై పోటీచేసి ఓటమి పాలయ్యారు. అనంతరం 1994లో రాయచోటి అసెంబ్లీ స్థానానికి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం 1999లో రాయచోటి అసెంబ్లీ స్థానానికి మండిపల్లి నారాయణ రెడ్డి పై పోటి చేసి విజయం సాధించారు. 2004లో రాయచోటి అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మార్చి శ్రీలత రెడ్డికు టికెట్ ఇవ్వడంతో ఆమె పై సైతం పాలకొండ్రాయుడు విజయం సాధించారు. 2004 తర్వాత నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా లక్కిరెడ్డిపల్లె నియోజకవర్గం గల్లంతు కావడంతో లక్కిరెడ్డిపల్లిలోని రాజకీయ నేతలు రాయచోటి నియోజకవర్గంలో పోటీ చేయక తప్పలేదు. 31 ఏళ్ల తన రాజకీయ ప్రస్థానంలో 8 దఫాలు ఎమ్మెల్యేగా పోటీ చేసి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. రాజంపేట పార్లమెంట్ స్థానానికి రెండు దఫాలు పోటీ చేసి ఒక సారి ఎంపిగా విజయం సాధించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తర్వాత ఆయన రాజకీయాలకు దూరంగా ఉన్నారు. రాయుడు వారసులు సుగవాసి బాలసుబ్రమణ్యం, సుగవాసి ప్రసాద్ బాబులు ప్రస్తుతం తెలుగు దేశం పార్టీలో కొనసాగుతున్నారు.

**పలువురు నాయకులు సంతాపం:**

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాస్ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు ఆర్. రమేష్ కుమార్ రెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి, మోహన్ రెడ్డి, టిడిపి నియోజక వర్గ నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, హరి ప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, నియోజకవర్గం లోని పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాలకొండ్రాయుడు పార్థివ దేహాన్ని సందర్శించి సంతాపం తెలిపి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**నేడు రాయచోటికి రానున్న టీడీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు:**

మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు మృతికి టిడిపి పార్టీ తరపున టీడీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలతో కలిసి బుధవారం ఉదయం రాయచోటి పట్టణంలోని గాలివీడు మార్గంలోని టిడిపి కార్యాలయంలో ఉంచిన పాలకొండ్రాయుడు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించనున్నారు.





# పాలకొండ్రాయుడు మరణం టీడీపీకి తీరని లోటు

### -రాష్ట్ర రవాణా, క్రీడా మరియు యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా క్రీడా మరియు యువజన శాఖ మాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సుగవాసి పాలకొండ్రాయుడు భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పాలకొండ్రాయుడు రాయచోటి నియోజకవర్గానికి టిడిపి పార్టీ తరపున ఎమ్మెల్యేగా నాలుగుసార్లు గెలుపొంది ప్రాతినిధ్యం వహించారని, రాజంపేట నియోజకవర్గానికి ఒకసారి ఎంపీగా గెలుపొంది ప్రాతినిధ్యం వహించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా మరియు ఎంపీగా ఆయన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. తాను రాజకీయాలలోకి వచ్చినప్పటి నుండి పాలకొండ్రాయుడుని గమనిస్తూ ఉండేవాడినని ఆయన చేసిన మంచి పనుల వల్ల ఎంతో స్ఫూర్తి పొందానన్నారు. అటువంటి మహోన్నతమైన నాయకుడిని పోగొట్టుకోవడం టిడిపి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ఆయన మరణాన్ని తట్టుకునే శక్తిని వారి కుటుంబ సభ్యులకు ఇవ్వాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానన్నారు.



## ఊటుకూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### - అక్కడక్కడ మృతి చెందిన శ్రీనివాసు రాజు

### - నిండు ప్రాణం తీసుకున్న కారు అతివేగం

**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్:** అతివేగం కారణంగా ఓ నిండు ప్రాణం పోయింది. వివరాల్లోకి వెళితే రాజంపేట మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన చంద్ర రాజు శ్రీనివాసరాజు (46) అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం ఏపీ 39 సి టి 2901నెంబర్ గల స్కూటీ వాహనంలో రాజంపేట నుండి ఊటుకూరు వైపు వెళుతుండగా అదే సమయంలో వెనుక వైపు నుండి వస్తున్న ఏపీ 39 %ఎ ఒ% 9997 నంబర్ గల కారు వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో శ్రీనివాసరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. కారు అతి వేగంగా ఢీకొనడంతో శ్రీనివాసరాజు తల రోడ్డుకు బలంగా తగిలి తీవ్ర రక్తస్రావం అయింది. దీంతో హుటాహుటిన స్థానికులు పోలీసులకు, 108 వాహనానికి సమాచారం అందించారు. ప్రధాన రహదారిపై ప్రమాదం జరగడంతో రోడ్డుకిరువైపులా వాహనాలు నిలబడిపోయి ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. శ్రీనివాసరాజుకు ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు కలరు. ఐదు నిమిషాలు ఆగితే ఇంటికి వచ్చే కన్నతండ్రి ప్రాణం పోగొట్టుకొని విగతాజీవిలా రోడ్డుపై పడి ఉన్న తండ్రిని చూసి కూతుళ్లు, కుమారుడు కన్నీరు మున్నీరయ్యారు. గ్రామ వాస్తవ్యుడు కళ్ళముందే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామస్తులు తీవ్ర మనోవేదన గురయ్యారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి మృతదేహాన్ని పరిశీలించి ట్రాఫిక్కు అంతరాయం లేకుండా పోలీసులు, గ్రామస్తులు చర్యలు చేపట్టారు. మృతదేహం పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి రాజంపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.




## యానిమేటర్లకు "వెలుగు"

**(మొదటి పేజీ తరువాయి)**బ్యాంకు వారు 10 మంది సభ్యులకు లోన్ రూపంలో మరియు వారి వ్యక్తిగత ఖాతాలో డబ్బులు జమ చేసినందున పది మందే దానికి జవాబు చెప్పాలని మిగతా విషయాలు మీరు బయట చూసుకోవాలి, మీరు చేసిన నగదు బదిలీలకు మాకు ఎటువంటి సంబంధం లేదని బ్యాంకు వారు చెప్పడంతో ఈ వ్యవహారాలన్నీ బయటకు వచ్చాయి.

గతంలో ఉన్న మండల ప్రాజెక్టు ఆఫీసర్ వీటిపై ఏనాడు దృష్టిసాదించగా నాయకులకు భజన కార్యక్రమాలు చేసుకుంటూ కాలం గడిపారు. అది ప్రస్తుతం ఉన్న అధికారి మెడకు చుట్టుకోవడంతో బ్యాంక్ అధికారులు కలిసి రుణం తీసుకున్న గ్రూపులను విచారించక జరిగిన సంఘటన తెలుసుకున్న మండల ప్రాజెక్ట్ అధికారి అవ్వాకు గురయ్యారు. వివో లు గ్రూప్ సభ్యులకు లోన్ ఇప్పించడం వారి వద్ద నుంచి తిరిగి ఆ సమయానికి రికవరీ చేయడం మానేసి పర్సంటేజీలు రూపంలో గ్రూప్ సభ్యులు వద్ద నుండి వసూలు చేసి బ్యాంక్ లో తిరిగి జమ చేయకుండా ఉన్నవారిపై తప్పకుండా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఇందులో సుమారుగా 15 నుండి 20 లక్షల రూపాయలు పక్కదారి పట్టించారని ఇంతవరకు వాటిని రికవరీ చేయలేదని ఆయన తెలిపారు. మండలంలో ఇది ఒకటి రెండు చోట్ల మాత్రమే జరిగిన సంఘటనని మండలంలో ఉన్న 716 గ్రూపులను, 26 మంది వివో లను ఒకచోట చేర్చి పూర్తి విచారణ జరిపిన అనంతరం దీనిపైన సమగ్ర నివేదిక అందజేస్తామని ఆయన తెలిపారు.

# ఆక్రమణదారుల ఆగడాలను అరికట్టలేరా...!


**– పట్టణంలో మళ్లీ తెరపైకి అక్రమాలు – పట్టించుకోని మునిసిపల్ అధికారులు**



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** ఆక్రమణదారుల ఆగడాలను అరికట్టలేరా అని బి.కొత్తకోట నగర పంచాయతీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.పట్టణంలో అక్రమాలపై ఉక్కుపాదం మోపుతామని హడావిడి చేసిన మునిసిపల్ అధికారులు మళ్ళీ పట్టణంలో అక్రమాలు చేస్తున్నా కన్నెత్తి చూడకపోవడం గమనార్హం.ఎవరికి లబ్ధి చేకూర్చేందుకు అక్రమాలను తొలగించారని,అక్రమ కట్టడా లని గుర్తించి తొలగించినా వారు మరల యధావిధిగా కాలువలపై అక్రమంగా నిర్మాణాలు చేపడుతూ రోడ్డువైపుకు వచ్చేలా రేకులు వేసుకుంటున్న అధికారులు అటువైపు చూడకపోవడంతో చర్చించుకుంటున్నారు. దీనిని బట్టి చూస్తుంటే ఆక్రమాలు తొలగించే పేరుతో హడావిడి చేశారే తప్ప ఒరిగిందేమీ లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మురుగునీటి కాలువలు తొలగించారు కానీ,కాలువలు నిర్మించడం మరిచారని, అందుకు బడ్జెట్ లేదనే కారణాలు చెప్పడం



తప్ప,తొలగించిన ఆక్రమణలపై కాలువలు నిర్మించకపోవడంతో దోమల బెడద మరియు మురికి కాలవలో పురుగులు ఎక్కువై, దుర్వా సన వెదజల్లుతోందని ప్రజలు వాపోతు న్నారు.గతంలో కలెక్టరుకు ఫిర్యాదు చేసిన రంగసముద్రం రోడ్డులోని అంబటి రాజేష్ కలెక్టరుకు ఫిర్యాదు చేసి మూడు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు మురుగునీటి కాలువలు నిర్మించకపోవడంతో పెద్దపెద్ద ఎలకలు కాలువలో సంచరిస్తూ ఇంటి పునాదులు తొవ్వేస్తున్నాయని,ఇండ్లు కూలి ప్రాణ నష్టం జరిగితే ఎవరు బాధ్యులని అంబటి రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు.ఆక్రమణలు తొలగించిన అధికారులు మరల ఆక్రమణలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవడంలో విఫల మయినట్లు ప్రజలు పేర్కొంటున్నారు. ఇదంతా చూస్తుంటే ఎవరికి లబ్ధి చేకూర్చడం కోసం ఆక్రమ కట్టడాలు పేరుతో కాలువలు కూల్చి వేయడం, బస్టాండ్ లోని కరెంటు మీటర్లతో సహా తొలగించడమని పలువురు ప్రజలు మండిపడుతున్నారు .కాలువలను దుర్వాసన వచ్చే విధంగా వదిలేయడంతో సొంతంగా మేమే కాలువలు నిర్మించకుంటామని,ఖర్చు ఎవరు భరిస్తారని దుకాణ యజమానులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా ఆక్రమణలు పూర్తిస్థాయి తొలగించి దుకాణదారులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరారు.



అర్జీ రశీదు

PGRS - Monday Mandal Level
Annamayya

| | | | |
|---|---|---|---|
| Grievance No | ANMY20250203858 | అర్జీ నమోదు తేది | 03-02-2025 |
| అర్జీ విభాగము | Municipal Administration-->Public Health And Sanitation->Desilting Of Drain | | |
| పేరు | AMBITI RAJESH KUMAR | ఫోను | 9676648212 |
| జిల్లా | Annamayya | మండలము | B Kothakota |
| సచివాలయము | SIMHAMSTREET-(U), 11090973 | ప్రస్తుత నివాసం | 11-234, 11-234, SIMHAMSTREET-(U), 11090973, B Kothakota, Annamayya |
| పరిష్కరించు అధికారి | Municipal Commissioner, B Kothakota | | |
| గడువు | 3 Day(s) | పరిష్కరించు గడువు తేది | 06-02-2025 |
| ఎన్రోల్మెంట్ ఆపరేటర్ | Revenue Divisional Officer, Madanapalli | | |

గమనిక! మీ యొక్క ఫిర్యాదు స్థితి కొరకు మీరు మీ Grievance No # ని ఉపయోగించి http://pgrs.ap.gov.in లో మీ అర్జీ పై తదుపరి పురోగతిని తెలుసుకోవచ్చు.

## ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించడానికే వైద్యశిబిరలు

**– కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి వెల్లడి – చిప్పిలి ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన**

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించడానికి వైద్య శిబిరాలు దోహదపడుతాయని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పేర్కొన్నారు.చిప్పిలిలో మంగళవారం పసుపులేటి చలపతి రాయల్ ఆధ్వర్యంలో సత్సంగ్ ఫౌండేషన్ మరియు స్వస్థ ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది.400 మంది ప్రజలకు వైద్య పరీక్షలు చేయించుకొని,ఉచితంగా మందులు తీసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ చలపతి మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో నొప్పులు,ఎముకల జాయింట్స్,బిపి,షుగర్,కిడ్నీ స్త్రీల వ్యాధులకు ప్రముఖ వైద్యులు విచ్చేసి పరీక్షలు నిర్వహించి, సల హాలు సూచనలు అందించి




ఉచితంగా మందులను అందజేశారు.అదేవిధంగా రక్తపోటు తనిఖీలు,షుగర్ పరీక్షలు,డెన్సిటీ టెస్టులను ఉచితంగా నిర్వహిం చారు.ఉచిత వైద్య శిబిరం విజయవంతం కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఇలాంటి మంచి కార్యక్రమంను ప్రజలకు నిర్వహించినందుకుగాను కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆయన తనయుడు పసుపులేటి శశి కుమార్లను సత్సంగ్ ఫౌండేషన్ స్వస్థ ఆసుపత్రి వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి,రైల్వే రమణా రెడ్డి,బి.వై.ఎస్ పునీత్ కుమార్, హరి,పసుపులేటి వరప్రసాద్,డాక్టర్లు కృష్ణ తేజ,శిల్ప, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలల భవితకు కిషోరి వికాసం గొప్ప కార్యక్రమం : సిడిపిఓ పద్మావతి

**గాలివీడు, మేజర్ న్యూస్ :** బాలల భవితకు కిశోరి వికాసం గొప్ప కార్యక్రమం అని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పేరంపల్లి పంచాయతీలో బాలికల ఆరోగ్యం మరియు శ్రేయస్సు వంటి అంశాల మీద కిషోరి బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కిషోరి బాలికల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి




ష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న దని పేర్కొన్నారు. బాలికలు రుతు స్రావం సమయం లో పరిశుభ్రతను పాటించాలని పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని, వీటిని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం సూపర్వైజర్లు అరుణకుమారి, సోని ఎంఎస్కే లక్ష్మీదేవి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## కోదండరామస్వామి ఆలయంలో వైభవంగా శ్రీ సీతా జయంతి వేడుకలు



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో మంగళవారం శ్రీ సీతా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామి వారిని మేల్కొలిపి, పరివార దేవతలకు తిరుమంజనం నిర్వహించారు. అనంతరం మూలవర్లకు వ్యాసాభిషేకం, ఆరాధన, అర్చన చేస్తారు. సాయంత్రం 5 గంటల నుంచి ఆలయంలోని రంగ మండపంలో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేకవేదికపైశ్రీసీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులను వేంచేపు చేస్తారు. ప్రత్యేకంగా సీతమ్మవారికి



"వాసంతిక పూజ" మల్లె పూలతో సహస్రనామ అర్చన నిర్వహించారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టిటిడి అధికారులు అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సమన్వయ సమావేశం



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో మండల సమాఖ్యలో మండల వ్యవసాయ అధికారి నీలావతి ఏపిఎం మధు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పిఎండిఎస్, ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌పై మండల స్థాయి అధికారులు , మహిళా సంఘాలల విఓ లీడర్, ఆర్ ఎస్ కే సిబ్బంది అందరితో పూర్తి స్థాయి అవగాహన మరియు ప్రకృతి వ్యవసాయ అనుభవాలు గురించి చర్చించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ప్రేమలత మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ లాభాలు మరియు అవశ్యకత ను రైతులకు మహిళా సంఘాల సభ్యులకు ఆర్ ఎస్ కే సిబ్బంది వివరించారు. అనంతరం ఏపిఎం మధు మాట్లాడుతూ ప్రతి వి ఓ స్థాయిలో వున్న సంఘం లోని మహిళా రైతులందరికీ ఖరీఫ్ ప్రణాళిక అమలు చేసేలా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏం టి రఘునాథ్, మోడల్ మేకర్ సుబ్బారామ్, ఎల్1. రాజేశ్వరి. ఉమాదేవి నవీన్.ఐసిఆర్‌పిలు,జిల్లానుంచిజూ.పి ఈ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ పాలకొండ్రాయుడుకి ఘనంగా నివాళులు

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** రాజంపేట మాజీ ఎంపీ రాయచోటి మాజీ ఎమ్మెల్యే దివంగత పాలకొండ్రాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో క్రికెట్ నిర్వాహకులు గ్రామాల ప్రజలు పాత్రికేయులు నివాళులర్పించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటి మాజీ ఎమ్మెల్యే దివంగత పాలకొండ్రాయుడికి సుండుపల్లెతో ఎంతో ముడిపడి ఉండేదని ఎన్నికల్లో సుండుపల్లె నుండి ఆయనకు అత్యధిక మెజార్టీ వచ్చేదని ఈ ప్రాంతంలో ఎవరైనా అన్నా అంటే నేనున్నానని భరోసా ఇచ్చిన వ్యక్తి ఇక లేరని ఆయన మరణం సుండుపల్లి మండలప్రజలకుతీరనిలోటనిపేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం గ్రామ కమిటీ అధ్యక్షుడు చెన్నం శెట్టి వెంకటరమణ రెడ్డయ్య రాజు పురం భాస్కర్ పాత్రికేయులు క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు



# ప్రజాబాంధవుడు పాలకొండ్రాయుడు

















## పది,ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

హాజరైన సర్పంచ్ పసుపులేటి చలపతి,ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి - నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జి.కృష్ణమూర్తి హర్షం





**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కార్మికుల కుటుంబాలలో విద్యాకుసుమాలు వికసించడం సంతోషంగా ఉందని కురవంక పంచాయతీ సర్పంచ్ పసుపులేటి చలపతి,మదనపల్లి ఎంఈఓ ప్రభాకర్ రెడ్డిలు పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక బేబీ వెల్కమ్ హోం నందు నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలు అందజేశారు.నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ జి.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కురవంక గ్రామ పంచాయతీ సర్పంచ్ పసుపులేటి చలపతి,మదనపల్లి మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రెడ్డి,బివైయస్ పునీత్,సొసైటీ అధ్యక్షురాలు పద్మావతమ్మ,కోశాధికారి కృష్ణ పూజిత,హెల్పింగ్ మైండ్స్ అధ్యక్షులు అబుబక్కర్ సిద్దిక్,రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలిలు పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఇంటర్మీ డియట్ నందు అత్యుత్తమ మార్కులు సాధించిన తేజశ్వని,ఛాయా కృష్ణ, మౌనిక,ఆయేషా,పదవ తరగతిలో కార్మిక కుటుంబాల నుంచి రాణించిన ఆణిముత్యాలు తారక్,వినయ్ కుమార్,గురు చరణ్,గణేష్, పల్లవి, లహరి,దినేష్,నవ్య తేజ,సాయితేజ,నళినిలకు జ్ఞాపిక,కాలేజ్ బ్యాగ్, నోట్ బుక్స్ పెన్నులు,డిక్షనరీలను అందజేశారు.అదేవిధంగా మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ విద్యార్థి లహరిని జ్ఞాపికతో సన్మానించారు.అనంతరం సర్పంచ్ పసుపులేటి చలపతి మాట్లాడుతూ పేద కార్మిక కుటుంబాలలో ప్రకాశించిన విద్యార్థులు మరింత బాధ్యతగా చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అందుకోవాలని పిలుపునిచ్చారు.కష్టపడి ఇష్టంతో చదివి మంచి బాధ్యత కలిగిన ఉద్యోగాలను అంది పుచ్చుకోవాలని ఆకాంక్షించారు.ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కష్టంగా ఉన్న ఇష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మరింత కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు.విద్య ద్వారానే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.నవ జీవన్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జి.కృష్ణమూర్తి మాట్లాడుతూ పది,ఇంటర్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందించడం ద్వారా వారు మరింత చక్కగారాణించేలాప్రోత్సహించడమేతమఉద్దేశ్యమన్నారు. భవిష్యత్తులోను ఇదే తరహాలో ప్రోత్సహిస్తామని ప్రకటించారు.సొసైటీ కార్యదర్శి కృష్ణ పూజిత మాట్లాడుతూ తాము కూడ కార్మిక కుటుంబం నుంచి వచ్చికష్టపడిచదివి మంచి భవిష్యత్తును అందుకున్నామని ఇదే స్ఫూర్తిని మీకుఅందించాలన్నఆశయంతోఈకార్యక్రమంఏర్పాటు చేశామన్నారు. మంచిప్రతిభకనబరిచిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. చంద్రమోహన్,చంద్రశేఖర్,విద్యార్థులువారితల్లితండ్రులు పాల్గొన్నారు.

## పరిశోధన పత్రం ప్రచురణకు అర్హత సాధించిన మిట్స్ విద్యార్థుల పరిశోధన

– అభినందించిన కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్ చౌదరి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు బి.టెక్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న వై.యుగంధర్ రెడ్డి,కే.రేవతి,ఎస్.ఎం అబ్దుల్ రజాక్,సి.మనోహర్,ఎం.చరణ్ సాయి నాయుడు,బళ్లారి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజిమెంట్,బళ్లారి కళాశాలలో జరిగిన అంతర్జాతీయ ఐఈఈఈ సాంకేతిక సదస్సులో 10 యూనిట్ పవర్ ఉత్పత్తి వ్యవస్థలో ఖర్చు మరియు ఉద్గారాలను గరిష్టంగా తగ్గించడంపై విండ్స్ ఎనర్జీ ఇంటిగ్రేషన్‌తో వివిధ ఆప్టిమైజేషన్ సాంకేతికతల ఉపయోగం అనే అంశంపై పరిశోధనకుగాను పరిశోధన పత్రం ప్రచురణకు అర్హత పొందిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలియజేశారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటి పారిశ్రామిక యుగంలో పునరుత్పాదక ఇంధన వనరుల సమర్థవంతమైన వినియోగం అత్యంత అవసరంగా మారిందని,ఈ నేపథ్యంలో,విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థల్లో ఖర్చును తగ్గించడం,ఉద్గారాలను నియంత్రించడం మరియు విండు శక్తిని సమర్థవంతంగా సమీకరించడం లక్ష్యంగా తీసుకుని 10 యూనిట్ల పవర్ జనరేషన్ వ్యవస్థపై సమగ్ర అధ్యయనం నిర్వహించబడింది.ఈ అధ్యయనంలో ఫైర్‌ప్లై ఆల్గోరిథం,జన్యు ఆల్గోరిథం,పార్టికల్ స్వామ్ ఆప్టిమైజేషన్ వంటి ఆధునిక ఆప్టిమైజేషన్ పద్ధతులు వినియోగించబడ్డాయి.విండు శక్తి అనేది స్థిరత్వం లేని వనరు అయినప్పటికీ,ఈ సాంకేతికతల ద్వారా దాన్ని విద్యుత్ గ్రిడ్‌లో సమర్థవంతంగా ఇంటిగ్రేట్ చేయగలిగారు.ఫలితంగా విద్యుత్ ఉత్పత్తిలో ఖర్చు గణనీయంగా తగ్గించడమేకాక,కార్బన్ డై ఆక్సైడ్ వంటి హానికరమైన ఉద్గారాల ఉత్పత్తి తగ్గిందని విభాగాధిపతి డాక్టర్ పవన్ కుమార్ తెలిపారు.పరిశోధనకు సహకరించిన కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కే.రేవతి మరియు విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అభినందనలు తెలియజేశారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించండి

– బోనాసి జాన్ బాబుకు మాజీ శాసనమండలి చైర్మన్ ఎం.డి.షరీఫ్ సూచనలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : ఏపీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మదన పల్లి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ మైనార్టీ నాయకులు బోనాసి జాన్ బాబుకు ఆంధ్రప్రదేశ్ మైనార్టీ శాఖ సలహాదా రులు,మాజీ శాసనమండలి చైర్మన్ ఎం.డి.షరీప్ సూచించారు.మంగళవారం విజయవాడ తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎం.డి.షరీఫ్ ని జాన్ బాబు మర్యాద పూర్వ కంగా కలిశారు.క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ద్వారా క్రైస్తవులకు సబ్సిడీ రుణాలను బ్యాంకుల ద్వారా పరిమితిని విధించారు.ఈ పరిమితిని ఎత్తివేసి ఎక్కువ సంఖ్యలో క్రిస్టియన్లకు రుణాలు మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేయాలని,మరీ ముఖ్యంగా క్రైస్తవులకు ఎక్కడైతే సమాధులస్థలముగతకొన్నిసంవత్సరాల నుండి లేదో వారికి సమాధుల స్థలం కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశామని,ప్రతినెల పాస్టర్ల గౌరవేతనం బ్యాంకుల్లో జమ చేస్తామని ఆయన తెలిపార న్నారు.త్వరలో జరగబోవు మహానాడుకి క్రైస్తవులను అధిక సంఖ్యలో కడపకు తరలివచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారన్నారు. తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ మైనారిటీ విభాగానికి త్వరలోనే కమిటీ వేస్తామని ఆయన హామీ ఇచ్చారన్నారు.అనంతరం జాన్ బాబు క్రైస్తవ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుండడంపై హర్షం వ్యక్తం చేశారు.పాస్టర్లకు గౌరవ వేతనం మంజూరు చేసినం దుకు ముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,మంత్రి నారా లోకేష్ బాబు,మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు.కూటమి ప్రభుత్వానికి క్రిస్టియన్ మైనారిటీలు రుణపడి ఉంటారని ఆయన స్పష్టం చేశారు.

## ఆదర్శ నాయకుడు పాలకొండ్రాయుడు

– మాజీ ఎమ్మెల్యే పాలకొండ్రాయుడు పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ఆదర్శనాయకుడు సుగవాసి పాలకొండ్రాయుడు అని మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి అన్నారు. పాలకొండ్రాయుడు పార్థీవ దేహాన్ని మోహన్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. ఆయన మృతిపట్ల సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఒక పర్యాయం ఎంపీగా పనిచేసిన పాలకొండ్రాయుడు మృతి తీరని లోటన్నారు. నిరంతరం ప్రజాశ్రేయస్సుకే పాటుపడ్డారని, ప్రజల హృదయాలలో శాశ్వితంగా నిలిచారని మోహన్ రెడ్డి తెలిపారు.జెడ్ పి టి సి మాసన వెంకట రమణ, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్,జానం రవీంద్ర యాదవ్,మాజీ కౌన్సిలర్ ఆనంద్ రెడ్డి,కోఆప్షన్ అయ్యవారురెడ్డి, తిరుపాల్ నాయుడు, సయ్యద్ అమీర్, సుద్దమల్ల జనార్దన్ రెడ్డి, సూరంవెంకటసుబ్బారెడ్డి,చెన్నారెడ్డి, ఎంపిటీసీ జగన్ మోహన్ రెడ్డి,మాజీ ఎంపిటీసీ సగినాలశివశంకర్, రాజబాబు, రామచంద్రా రెడ్డి నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## మౌలాకా పహాడ్ గంధం మహొత్సవానికి హాజరుకండి

– నిస్సార్ అహమ్మదును ఆహ్వానించిన ఉరుసు ఉత్సవ కమిటీ పెద్దలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం,పెద్దమండ్యం మండలం,కలిచర్ల మౌలాకా పహాడ్ ఉరుస్ మహొత్సవంలో పాల్గొనాలని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మదుకు ఉరుసు ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానం పలికారు.మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి విచ్చేసిన ఉరుసు ఉత్సవ కమిటీ సభ్యులు స్సార్ అహమ్మదుకు ఆహ్వానం పలికారు. ఈనెల 8వ తేది గంధం మహొత్సవం, ఖవ్వాలీ,పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం జరుగుతుందని మత పెద్దలు తెలిపారు.కడప పెద్దదర్గాపీఠాధిపతిసయ్యద్ఆరిఫుల్లా సాహెబ్ హుస్సేనీఆధ్వర్యంలో నిర్వహించే గంధం మహొత్సవంలోమదనపల్లెవైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్, మదనపల్లెమున్సిపల్‌చైర్ పర్సన్ మనుజాలకు ఆహ్వానం పలికారు.ఉరుస్ మహొత్సవంలో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమానికితప్పక హాజరవుతానని నిస్సార్ అహమ్మద్ మత పెద్దలకు హామీ ఇచ్చారు

## శ్రీ సాయి కళాశాలలో పాలకొండ్రాయుడికి ఘనంగా నివాళి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల స్థాపనకు ప్రేరణగా నిలిచిన రాయచోటి పెద్దాయన, సుగవాసి పాలకొండ్రాయుడు మంగళవారం నాడు స్వర్గస్థులైన వార్త మమ్మల్ని తీవ్రంగా బాధించిందనికళాశాలచైర్మన్‌పి.వి. సుబ్బయ్య తెలిపారు.వారు కళాశాల అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయ మైనవిఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ యువతకు నాణ్యమైన విద్యను అందించేం దుకు శ్రీ సాయి విద్యా సంస్థలు కట్టుబడి ఉన్నాయని కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యుల కు ఈ విషాద సమయంలో భగవంతుడు ఆదరణ ధైర్యాన్నిప్రసాదించాలనిఅందరూమన స్ఫూర్తిగాప్రార్థించారు.ఈసందర్భంగా కళాశా లలో ఏర్పాటు చేసిన సంతాప సభలో డా. సుధాకర్‌రెడ్డి,ప్రిన్సిపాల్‌డా.బాలాజీ, అధ్యా పకులు విద్యార్థులుపాల్గొన్నారు.కొద్దిసమయం మౌనం పాటించి, పాలకొండ్రా యుడు సేవ లనుస్మరించుకుంటూశ్రద్ధాంజలి ఘటించారు.



సూర్య
www.suryaa.com

బుధవారం
7 మే 2025

## కన్నుల పండుగగా భద్రావతి భావనారాయణ స్వామి ఊరేగింపు



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం–గ్రామంలో మంగళవారం భద్రావతి భావనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా రెండవ రోజు ఊరేగింపు కార్యక్రమం వైభవంగా తెల్లవారుజామున ఉదయం మూడు గంటల నుండి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి కాయ కర్పూరం సమర్పించారు ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదం అంద చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



# విద్యార్థిని అదృశ్యం

**– తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు**

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** 10వ తరగతి అమ్మాయి అదృశ్యమైన సంఘటన బి.కొత్తకోట మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని మొటుకు పంచాయతీ, పులుసుమానుపెంటలో నివాసముండే వెంకటరమణకి ఒక కుమార్తె,ఒక కుమారుడు ఉన్నారు.కుమార్తె అనుష్క (15) మదనపల్లి జడ్పీ హైస్కూల్ నందు పదవ తరగతి వరకు చదివి ఈ సంవత్సరం పరీక్షలు రాసి ఫెయిల్ అయ్యి ఇంటి వద్దనే ఉంటోంది. ఈ నేపథ్యంలోఈనెల 3వ తేదీన అమ్మాయి తండ్రి సొంత పనినిమిత్తం మదనపల్లికి వెళ్లగా,అతని భార్య వ్యవసాయ పనులకు పొలానికి వెళ్లింది.అదేరోజు సాయంత్రం 6 గంటలసమయంలో తన తమ్ముడికి అంగడికి వెళ్లి వస్తానని చెప్పి,తరువాత ఎంతసేపటికి తిరిగి రాలేదు.దీంతో విద్యార్థి తండ్రి వెంకటరమణ, భార్యకుమారుడు చుట్టుపక్కల ప్రాంతాలలోనా బంధువుల ఇళ్లలోను వెతకగా అనుష్క ఆచూకీ లభించలేదు.దీంతో మంగళవారం పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేయగా పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జీవన్ గంగాధర్నాథ్ బాబు తెలిపారు.

## అహోబిలం నుండి ఒంటిమిట్టకు చేరిన శ్రీకృష్ణ రథయాత్ర



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం నుండి చేపట్టిన శ్రీకృష్ణుడు రథయాత్ర మంగళవారానికి ఒంటిమిట్ట రామాలయానికి చేరుకుంది ఈ యాత్రలో దాదాపు 30 మందికి పైగా విష్ణు భక్తులు రథముతో పాటు కాలినడకన రావడం జరిగింది అడుగడుగునా రామ రామ కృష్ణ కృష్ణ అంటూ కీర్తనలు ఆలపిస్తూ పాదయాత్ర చేపట్టారు రాత్రికి కోదండ రామస్వామి సన్నిధిలో శ్వేద తీర్చుకొని ఈ యాత్ర బుధవారం ఉదయం నుండి ప్రారంభించి తిరుపతికి చేరుకోవడం జరుగుతుందని విష్ణు భక్తులు తెలియజేశారు.



# వెంకటరెడ్డి పల్లెలో బాల్య వివాహాలపై సమావేశం



**పదవ తరగతి విద్యార్థులను సన్మానించిన సర్పంచ్**

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలం లోనివెంకటరెడ్డిపల్లెలో డ్రాప్ అవుట్స్ బాల్య వివాహాలను అరికట్టాలని సర్పంచ్ నాయిని హరికృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో డ్రాప్ అవుట్స్ పిల్లలందరినీ మరలా రానున్న విద్యాసంవత్సరంలో పాఠశాలలలో చేర్పించాలని, బాల్య వివాహాలను అరికట్టి వారిలో అవగాహన కార్యక్రమాన్ని కల్పించాలని సర్పంచ్ గ్రామస్తులకు సూచించారు. గ్రామాలలో ఇటువంటి కార్యక్రమాల పట్ల సంబంధిత ఐసిడిఎస్ సచివాలయ సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు. అదేవిధంగా మొన్న పదవ తరగతి ఫలితాలలో గ్రామాలకి చెందిన విద్యార్థులు ఎం దీపిక, నార్ల తేజోమయి అనే విద్యార్థులు కష్టపడి చదివారని వారు కొనియాడారు.రైల్వేకోడూరులోని చిట్వేల్ రోడ్డు నందు ఉన్న జెడ్పీపీ గర్ల్స్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు సి రామయ్య ఆధ్వర్యంలో 101మంది విద్యార్థినులు ఉత్తీర్ణత అవ్వడం ఎంతో సంతోషమైన విషయమని ఆయన అన్నారు. అందులో ఎం దీపిక నార్ల తేజోమయి ఇరువురుని హాస్టల్ వార్డెన్ అమృత జ్యోత్స్న ప్రోత్సహించడంతో మంచి ఫలితాలను సాధించాలని వారి తల్లిదండ్రులు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు. వారు ప్రభుత్వ హాస్టల్లో ఉంటూ 539 మార్కులతో , అదేవిధంగా సదరు మండలంలోని అనంత రాజుపేట పంచాయతీలో నారాయణ రాజు పోడుకు చెందిన నార్ల తేజోమయి కూడా 532 మార్కులతో మంచి ఫలితాలను సాధించారని ఉపాధ్యాయులు, సర్పంచులు అభినందించారు. ఈ సందర్భంలో వెంకటరెడ్డి పల్లి సర్పంచ్ హరికృష్ణ రెడ్డి మాజీ జడ్పిటిసి శ్రీనివాసులు సచివాలయ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది ఘనంగా సన్మానించి అభినందించారు. కిశోర బాల వికాసం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు.

# అన్ని మతాలకు ఆత్మీయుడు పవన్ కళ్యాణ్

**– కడప జిల్లా జనసేన ముస్లిం ఫోరమ్ సమావేశంలోప్రభుత్వవిప్ అరవ శ్రీధర్**



**రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ :** అన్ని మతాలకు ఆత్మీయుడు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తెలియజేశారు. మంగళవారం రైల్వే కోడూరు జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర ఆధ్వర్యంలో జరిగిన పత్రికాసమావేశంలో కడప జిల్లా ముస్లిం జనసేన ఫోరమ్ నాయకులు కూడా పాల్గొని ప్రసంగించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్ మాట్లాడుతూ పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రసంగాన్ని వక్రీకరించి " ముస్లిం సమాజాన్ని కించ పరచినట్లు నీచంగా వికృత వార్తలను వండి వారిస్తున్న వైసీపీ నాయకుల వైఖరిని ఖండించారు. రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుచు పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు వేరు, ముస్లిం సమాజం వేరు ఈ విషయాన్ని ప్రతి భారతీయుడు అర్థం చేసుకున్నారు, సెక్యులరిజం పేరుతో పరిధులు దాటి మాట్లాడుతున్న సూడో సెక్యూలరిస్టులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. జిల్లా జనసేన ముస్లిం ఫోరమ్ నాయకులు మాట్లాడుచు వైసీపీ అజ్ఞానులు, కొంతమంది దుష్ప్రచారకులు తప్పుడు ప్రచారం మానుకోక పోతే, ముస్లిం సమాజం, పవన్ కళ్యాణ్ గారి తరుపున పోరాటం చేస్తుంది అని అలాగే తెర చాటున రాజకీయ లబ్దికోసం తప్పుడు ప్రచారాలు చేసే వారికి ఒకటే చెబుతున్నాం.. కుల,మత ప్రాంత, వర్గ, వర్ణ భేదాలు లేని నాయకుడు పవన్ కళ్యాణ్ గారు అని ఆయనను ముస్లింలకు దూరం చేయాలనే కుట్రలు తిప్పికొడతామన్నారు..వక్ఫ్ పేరుతో కడపలో ర్యాలీలో పాల్గొన్న అంజాద్ భాష, అవినాష్ రెడ్డి తదితరులు.. ముస్లింలు సైతం కలిసివచ్చి పాల్గొన్న పెహల్గామ్ నివాళి ర్యాలీ లో ఎందుకు పాల్గొనలేదని.. ముస్లిం సమాజానికి మీరు చేసిన మేలు ఏమిటో తెలపాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో జనసేన ముస్లిం ఫోరమ్ నాయకులు మహమ్మద్ ఆలీ పఠాన్, గౌస్ లాజమ్, షోయబ్, సిద్దిక్, షబ్బీర్, షేక్ మహబూబ్ బాషా, రియాజ్, సుంకేసుల మస్తాన్, హుస్సేన్, షేక్ చాన్ భాష, షేక్ అబ్దుల్లా, షేక్ హటేల్, షేక్ లాలు, పగడాల వెంకటేష్, బీదం నవీన్ కుమార్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో విచ్చలవిడిగా ద్విచక్ర వాహనాల పార్కింగ్

**– చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది**



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** బి.కొత్తకోట సి.హెచ్.సి ప్రభుత్వ ఆసుపత్రి పార్కింగ్ కేరాఫ్ అడ్డాగా మారింది.బి.కొత్తకోట పట్టణానికి సొంత పనుల నిమిత్తం విచ్చేసి ఇక్కడ పార్కింగ్ చేసి వెళ్ళిపోతారు. విచ్చలవిడిగా ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేయడం వలన రోగులు,రోగుల సహాయకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అక్కడున్న సెక్యూరిటీకి నెలకు ఎంతో కొంత ముట్టచెప్పడంతో పార్కింగ్ చేస్తున్న ప్పటికీ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు అభిప్రాయపడు తున్నారు.మరికొందరు అయితే రోజులకొద్దీ ద్విచక్ర వాహనాలు,కార్లు పార్కింగ్ చేసి వెళ్ళిపోతున్నా పట్టించుకోకపోవడం శోచనీయం.దీనిపై వైద్యాధికారి,ఆస్పత్రిలో వైద్యులు చొరవ చూపాలని,లేనిపక్షంలో ప్రభుత్వ ఆసుపత్రి కాస్త పార్కింగ్ అడ్డాగా మారిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధించిన అధికారులు చొరవ తీసుకొని అనుమతి లేని వాహనాలను ప్రభుత్వ ఆసుపత్రిలో అను మతించకూడదని ప్రజలు కోరుకుంటున్నారు. అంతేకాకుండా వివిధ ప్రాంతాలనుండి సొంత పనులు నిమిత్తం వచ్చి దుకాణాలు ముందర షాపులకు అడ్డంగా పార్కింగ్ చేసి వెళ్లిపోయి ఎప్పుడో సాయంత్రంగా వస్తారని వారిని ఏమన్నా ప్రశ్నిస్తే దుకాణదారులు పైనే దుర్భాషలాడతారని పలువురు దుకాణదారులు తెలిపారు.అసలే పట్టణంలో ట్రాఫిక్ సమస్య,విచ్చలవిడి వాహనాలు పార్కింగుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# బాలికలకు రుతుక్రమ పరిశుభ్రత , లైంగిక విద్యపై అవగాహన తప్పనిసరి

– రెండవ రోజు కిశోర వికాసం వేసవి శిబిరంలో సిడిపిఓ నిర్మల జ్యోతి వెల్లడి



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం అన్నమయ్య జిల్లా, చిట్వేల్: మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చిట్వేల్ ప్రాజెక్ట్ పరిధిలో కొనసాగుతున్న కిశోరి వికాసం వేసవి శిబిరం – 2025లో భాగంగా, మే 6వ తేదీన రెండవ సెషన్ విజయ వంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రుతుక్రమ పరిశు భ్రత, లైంగిక విద్య, ఆత్మరక్షణపై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యంగా కార్యక్రమం జరిగింది. ఈ సెషన్‌కు సిడిపిఓ నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో ఈ శిబిరం ప్రారంభమైనది. విషయ నిపుణులుగా సూపర్వైజర్స్ శ్రీమతి వసుంధరమ్మ, శ్రీమతి విశాలాక్షి, శ్రీమతి సురేఖ రాణి, మహిళా పోలీసు అధికారిణి శ్రీమతి అమరావతి, ఎ.ఎన్.ఎం. శ్రీమతి పద్మావతి, మరియు ఆంగన్‌వాడీ వర్కర్లు పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రుతుక్రమ సమయంలో అనుసరించాల్సిన పరిశుభ్రతా చర్యలు, శానిటరీ నాప్‌కిన్ల సురక్షిత వినియోగంపై మార్గదర్శకత శారీరక, మానసిక మార్పులపై అవగాహన. గుడ్ టచ్– బ్యాడ్ టచ్, వ్యక్తిగత భద్రత, లైంగిక దౌర్జన్యానికి వ్యతిరేకంగా తగిన జాగ్రత్తలు. మహిళా పోలీసు అధికారి అమరావతి గారు బాలికలకు గుడ్ టచ్– బ్యాడ్ టచ్, ఆత్మరక్షణ మార్గాలు, హెల్ప్‌లైన్ నంబర్లు గురించి వివరించారు. ఏఎన్‌ఎంపద్మావతి బాలికల శారీరక మానసిక ఆరోగ్యాన్ని కాపాడేందుకు రుతుక్రమం సమయంలో పరిశుభ్రత పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. ప్యాడ్స్ వినియోగం, సరైన పార్వదకరణ పద్దతులు, పాత ఆచారాల్లోని అపోహలను గురించి వివరించారు. సూపర్వైజర్స్ వసుంధరమ్మ, విశాలాక్షి, సురేఖ రాణి గార్లు బాలికలకు రుతుక్రమం సమయంలో బాలికలు తీసుకోవలసిన పోషకాహారాలపై అవగాహన కల్పించారు. సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ కిశోరి బాలికల్లో జరిగే శారీరక మానసిక మార్పులు, స్వీయరక్షణ, లైంగికవేధింపులకుగురైనప్పుడు తీసుకోవలసిన చర్యలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. "ఈ శిబిరాలు బాలికల్లో ఆరోగ్యంపై అవగాహనను పెంపొందించి, నైతికంగా, భౌతికంగా బలమైన వ్యక్తులుగా ఎదిగేందుకు తోడ్పడతాయి. స్వీయ జాగ్రత్త, గౌరవం, భద్రతపై అవగాహన అత్యంత అవసరం" అని పేర్కొన్నారు. కిశోరి బాలికలు ఉత్సాహంగా పాల్గొని ప్రశ్నలు అడిగి చర్చల్లో పాల్గొన్నారు. చివరగా అభిప్రాయ సేకరణలో బాలికలు ఈ శిక్షణ తమ జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

# కిశోరి బాలికలు మహిళా హక్కుల చట్టాలపై అవగాహన కల్పించుకోవాలి




**రామాపురం మేజర్‌న్యూస్:** మహిళా హక్కులు చట్టాలపై 14 నుండి18 వయసు గల కిశోరిబాలికలు మహిళ హక్కులు చట్టాలపై అవగాహన పంచుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ హుస్సేనమ్మ సరస్వతి పల్లి జిఎం ఎస్.కె మౌనిక అన్నారు మండలంలోని హసనాపురం పంచాయతీ కొండవాండ్లపల్లి అంగన్వాడి కేంద్రంలో రామాపురం సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ హుస్సేనమ్మ , సుజాత రెడ్డిలు సరస్వతి పల్లె పంచాయతీ ఉడుం వారిపల్లి లో బుధవారం అంగన్వాడీ కేంద్రంలో 14 నుండి 18 మధ్య వయసుగల బాలికలు కిశోరి బాలికలు వికాసం పై మహిళా హక్కులు చట్టాలు రక్తహీనత ఆరోగ్యపరమైన సమస్యలపై ఎలాంటి పౌష్టికాఆహారం తీసుకోవాలి అనే అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు గ్రామాలలో అవ్వ తాతలు మనవరాలు పెళ్లి చూడాలని చిన్న వయసులోనే పెండిల్లు చేస్తుంటారని ఆడపిల్లకు18 నిండిన తర్వాత మగ పిల్లలకు 21 పెళ్లి వయసు అని ఈ వయసులోపు పెళ్లిళ్లు చేస్తే చట్టరిత నేరమని తెలిసిన ఇప్పటికిగ్రామాలలోబాల్యవివాహాలు చేస్తున్నారని వీటిపై అవగాహన కలిగి ఉండాలని ఆడపిల్లలు తమ భవిష్యత్తుపై లక్ష్యాలను నిర్ణయించుకొని ముందు సాగాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రహజాన్ కిశోరి బాలికలు తదితరులు పాల్గొన్నారు

# మహిళా సాధికారతకు తూట్లు పొడుస్తున్న కూటమి సర్కార్

– మహిళా కుట్టుమిషన్ల పథకంలో భారీ అవినీతి – మదనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా కిరణ్ రెడ్డి ఆరోపణ



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** బీసీల పేరు చెప్పుకొంటు 245 కోట్లు కూటమి ప్రభుత్వం లూటీ చేస్తోందని మదనపల్లి మునిసిపల్ ఛైర్ ర్సన్ మనుజా కిరణ్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కుట్టు మిషన్ల పేరుతో కోట్ల రూపాయలు దండు కోవడానికి కూటమి ప్రభుత్వం సిద్ధమైందని నిప్పులు చెరిగారు. బీసీల పేరు చెప్పి వందల కోట్ల రూపాయల భారీ స్కాంకు కూటమి ప్రభుత్వం పాల్పడుతోందన్నారు. బీసీలకు అందాల్సిన కుట్టు మిషన్లను ఆసరాగా చేసుకొని వందల కోట్ల రూపాయలు దండు కోవడానికి ప్రభుత్వం సిద్ధమైందని తెలిపారు. కుట్టు మిషన్లు పంపిణీ మరియు టైలరింగ్ మొత్తం బీసీ లబ్ధిదారులు లక్షమందికి ఒక్కో లబ్ధిదారునికి ప్రభుత్వం కేటాయించింది 23 వేల రూపాయలు కాగా కుట్టుమిషన్ కొనుగోలు కొరకు 4300 రూపాయలు ఒక వ్యక్తి టైలరింగుకు కాంట్రాక్ట్ అవుట్ పోస్ట్ కు ఇచ్చింది 3 వేల రూపాయలు ఇలా ఒక్కో బీసీ లబ్ధిదారులకి కుట్టు మిషన్ శిక్షణ అయ్యే మొత్తం ఖర్చు రూ. 7300 అయితే ఈ విధంగా ఒక లక్ష మంది లబ్ధి దారులకు అయ్యే ఖర్చు 73 కోట్లు రూపాయలు అన్నారు. మొత్తం అంచనా మొత్తాన్ని230కోట్లకుపెంచారనివిమర్శించారు. గత జగనన్న ప్రభుత్వం లో మహిళలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి నేరుగా వారికే సంక్షేమ పథకాలు అందేవిధంగా చూడడం జరిగిందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంసంక్షేమపథకాలు ఇవ్వకపోగా స్వయం ఉపాధి పథకాల్లోనూ భారీఅవినీతికితెరతీసిందనివిమర్శించారు. మహిళలుస్వయం ఉపాధిలో ఆర్థిక స్వావలంబన సాధించడానికి దోహదపడే కుట్టు మిషన్లు పంపిణీ శిక్షణ కార్యక్రమంలోనూ ఇది చోటుచేసుకోవడం బాధాకరమ న్నారు. ఈ పథకాన్ని సొంత ప్రయోజ నాల కోసం అయిన వారికి అప్పగించి, మహిళా లబ్ధిదారులు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. అలాగే దోపిడీకి తెర తీసిన స్కాంలను ఆమె ఖండించారు. వైకాపా మహిళా రాష్ట్ర కార్యదర్శి బీరంగి రేవతి, వైజయంతి, కో ఆప్షన్ మెంబర్ శారదా రెడ్డి, మునిసిపల్‌విభాగం కార్యదర్శి నాగమణి, నియో జకవర్గం మహిళాఅధ్యక్షురాలు మేరీ, వినూతా భాయి, శ్యామల, అపర్ణలు పాల్గొన్నారు.

# పాలకొండ్రాయుడు మృతి తీరని లోటు

– ప్రజా జీవితంలో ఆయన ఎందరికో ఆదర్శం

– టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ రాయుడు మృతి తీరని లోటు అని,ఆయన రాజకీయ జీవితం, ప్రజా పాలన ఎందరికో ఆదర్శమని తెదేపా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్థి జగన్మోహన్ రాజు తెలియజేస్తూ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుగవాసి పాలకొండరాయుడు మృతి ఆయన కుటుంబంతో పాటు, రాయచోటి నియోజకవర్గ ప్రజలకు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలకు తీరని లోటనీ,రాయచోటి ఎమ్మెల్యేగా 4 సార్లు, రాజంపేట ఎంపీగా ఒకసారి గెలిచిన పాలకొండ్రాయుడు కు రాయచోటి ప్రజలు, రాష్ట్ర నాయకులతో విడదీయలేని అనుబంధం ఉందనీ,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

# ఘనంగా టిడిపి నేతల పుట్టినరోజు వేడుకలు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేట పట్టణంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ నందు టిడిపి సీనియర్ నాయకులు జీ.వి సుబ్బరాజు,టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం అక్కడే పేదలకు అల్పాహారాన్ని ఇరువురు నేతలు ఏర్పాటు చేశారు. స్వయంగా వారి చేతులు గుండా పేదలకు అల్పాహారాన్ని వడ్డించి పుట్టినరోజు వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్

## అన్నా క్యాంటీన్‌లో పేదలకు అల్పాహారం

అద్దేపల్లి ప్రతాప్ రాజు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, తెలుగు యువత పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు,తెలుగు యువత పార్లమెంటు అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు,తేజాల ఆనంద్, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంటు మఉపాధ్యక్షులు అంజాద్ భాష, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించడానికే వేసవి శిక్షణ శిబిరం

– గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించడానికే రాష్ట్ర ప్రభుత్వం ఉచిత వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసిందని,ఈ శిబిరాలకు విద్యార్థుల నుండి విశేష స్పందన లభిస్తోందని మదనపల్లి శాఖ గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 28న ప్రారంభమైన ఈ శిక్షణ శిబిరం ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగుతోందన్నారు. జూన్ 6వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటలవరకుప్రతిరోజుతరగతులు జరుగుతాయన్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొంటు న్నార న్నారు. ఇందులో భాగంగా విశ్రాంత ఉపాధ్యాయులు రెడ్డెప్ప స్పోకెన్ ఇంగ్లీష్ ,మదన్ మానవతా విలువలు, కృష్ణమూర్తి మ్యాథమెటిక్స్,చంద్రకళ డ్రాయింగ్ బయాలజీ, రమణమ్మ భగవద్గీత అంశాలను నేర్పించడం జరుగుతోందన్నారు. అంతేకా కుండా ఈ శిక్షణ శిబిరానికి హాజరవుతున్న విద్యార్థులకు స్నాక్స్అందజేస్తున్నామన్నారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల వేసవి సెలవులనువృథాచేసుకోకుండాఈశిక్షణ శిబిరానికి పంపించాలని కోరారు. ఈ అవకాశాన్ని మదనపల్లి పట్టణ విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.





















# పాలకొండ్రాయుడు మృతి చాలా బాధకరం

### రాజకీయ వేత్తగా రాయచోటి అభివృద్ధికి,ప్రజలకు అందించిన సేవలు మరువలేనివి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మాజీ ఎంపి, ఎమ్మెల్యే, సుగవాసి పాల కొండ్రాయుడు రాజకీయ వేత్తగా రాయచోటి అభివృద్ధికి, ప్రజలకు అందించిన సేవలు మరువలేనివి అని మానవత సంస్థ అధ్య క్షులు గాండ్లపెంట ఖాదర్ బాష,సెక్రెటరి అంకం జయచంద్ర రెడ్డిలు కొనియాడారు. రాయచోటి పట్టణంలోని గాలివీడు రోడ్డు మార్గంలో నున్న వారి నివాసం వద్ద అయన బోతికాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఆయనపవిత్రమైనఆత్మకు శాంతి కలగాలని,వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతిని తెలిపారు. రాయచోటి శాఖ మానవత చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి,గౌరవ సలహాదారులు వెంకట రమణ,కన్వినర్ వెంకట్రామి రెడ్డి(బాబు), ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి, వెంకటేశ్వర రెడ్డిలు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆఖరి శ్వాస వరకు పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తూ ,తెలు గుదేశం పార్టీలో ఆయన చేసిన సేవలు అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.


# విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, కలకడ, వాయల్పాడు, వీరబల్లి, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, రాజంపేట క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

**8897594213, 9515583664**

## ఫ్రీమాన్సూన్ డ్రై షోయింగ్ విధానంతో భూమి సారవంతం



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** ప్రకృతి వ్యవసాయంలో ఫ్రీ మాన్సూన్ డ్రై షోయింగ్ విధానం తో భూమి సారవంతమవుతుందని అంతే కాకుండా భూమిలో పోషకాలు అభివృద్ధి చెంది భూమి గుల్లబారుతుందని ప్రకృతి వ్యవసాయ అధికారులుతెలపడం జరిగింది. మంగళవారం సిద్దారెడ్డి గారి పల్లికి చెందిన షబానా అనే మోడల్ ఫార్మర్ పొలములో 28 రకాల విత్తనాలతో ఒక ఎకరా పొలంలో ఫ్రీ మాన్సూన్ డ్రై షోయింగ్ విధానంలో విత్తనాలు బ్రాడ్కాస్టింగ్ ద్వారా వేయించడం జరిగినది అంటే రుతుపవనాలు రాకమునుపే విత్తనాలను బంక మట్టి బూడిద ఘనజీవామృతం ఆవు మూత్రంతో కలిపి విత్తన గుళికలుగా తయారుచేసి వేయడం వలన భూమిలో ఉన్నటువంటి క్రిమి కీటకాలు విత్తనాలను పాడు చేయవని తక్కువ వర్షపాతం కూడా అలసంద సజ్జ జొన్న మొదలైన విత్తనాలు తక్కువ వర్షపాతానికి మొలకెత్తి రైతులకు ఉపయోగపడతాయని అంతేకాకుండా రైతులు తక్కువ ఖర్చుతో భూమిని సతవు పెంచుకోవచ్చని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంఎంటి తిప్పమ్మ మరియు డిఎంఎంటి వీర నాగయ్య ఎన్ఎఫ్ఐలు యూనిట్ ఇన్చార్జిలు ద్వాక్రా సభ్యులు రైతులు పాల్గొన్నారు

## మూగజీవాల సేవలో తరిస్తున్న హెల్పింగ్ మైండ్స్ బృందం

**- ముదివేడు అటవీ ప్రాంతాల్లో వానరులకు ఆహారం,నీటి సదుపాయం**





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మదనపల్లె – కడప హైవే ముదివేడు అటవీ ప్రాంతాల్లో ఉన్న వానరులకు ఆహారం,నీటి సదుపాయాన్ని హెల్పింగ్ మైండ్స్ బృందం కల్పించింది.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ రోజురోజుకు ఎండలు పెరుగుతున్నాయని,అడవుల్లో వన్యప్రాణులు నీటి కోసం తల్లడిల్లుతున్నా యన్నారు. అరణ్యంలో ఎండల తీవ్రత పెరగడంతో మూగజీవాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నా యన్నారు .ఎండలు తీవ్రం కావడంతో గుక్కెడు నీటి కోసం అవి మైళ్లదూరం ప్రయాణం చేస్తున్నాయి. గొంతులోకి ఒక్క చుక్కనీరు కూడా దొరక్క వన్యప్రాణులు, పక్షులు గిలగిలా కొట్టుకుంటూ చనిపోతూ ఉంటాయి.త్రాగేందుకు నీరు లేక,ఆహారం దొరక్క మూగజీవాలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నాయని వాటికి నీటి,ఆహార సదుపాయం కల్పించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు విశ్వనాథ్,అర్చియా, కిరణ్,రష్మిక, సికిందర్, చైతు,చరణ్,రాబియా అంజుమ్ పాల్గొన్నారు.

## ఋతుక్రమ పరిశుభ్రత,లైంగిక విద్యపై బాలికలకు అవగాహన

**- హాజరైన సిడిపీఓ భాగ్యమ్మ**

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** బి.కొత్తకోట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బడికాయల పల్లి సచివాలయంలో కిశోరి వికాసం,వేసవి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రెండవ రోజైన మంగళ వారం ఋతుక్రమ పరిశుభ్రత,లైంగిక విద్యపై బాలికలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిడిపిఓ భాగ్యమ్మ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన నేను, ఋతుక్రమ పరిశుభ్రత,ఋతుస్రావం అపోహలు,వ్యక్తిగత పరిశుభ్రత,లైంగిక ప్రత్యుత్పత్తి,ఆరోగ్యం, ఆరోగ్యవంతమైన కుటుంబానికి, ఆరోగ్యవంతమైన తల్లి, కౌమార దశ బాలికలకు ప్రత్యేక వైద్యశాలలు అనే 8అంశాలపైఅవగాహనకలిగిఉండాలన్నారు.అదేవిధంగా కిశోరి బాలికలు ఆరోగ్యం పట్ల తగుజాగ్రత్తలు తీసుకోవాలని, పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకొని సంపూర్ణ ఆరోగ్యం ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలోఐసీడీఎస్‌సూపర్వైజర్‌హిజా ద్ ప్యారి, ఏఎన్ఎం,పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి కార్యకర్తలు కిశోరి బాలికలు పాల్గొన్నారు.



# ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితుల ఛలో విజయవాడ

**- 8న సీసీఎల్ఏ కార్యాలయం ముందు నిర్వాసిత రైతుల ధర్నా**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ 8న విజయవాడలోని సీసీఎల్ఏ కార్యాలయం ముందు జరుగు ధర్నాకు నిర్వాసిత రైతులు బయలుదేరారు.మంగళవారం మదనపల్లి రోడ్డు నందు విజయవాడకు వెళ్లే రైలులో బయలుదేరారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అన్నమయ్య జిల్లా,కురబలకోట మండలంలో ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించ తలపెట్టి బి.కొత్తోట మండలంలోని కోటవూరు గ్రామం,కురబలకోట మండలంలోని కురబలకోట, ముదివేడు, పిచ్చలవాండ్లపల్లి రెవెన్యూ గ్రామాల పరిధిలో 765.1235 ఎకరాల భూమిని ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా,బలవంతంగా లాక్కున్నర న్నారు.దాదాపు 300 మంది రైతులు నిర్వాసితులయ్యారని, దిగువపేతివారిపల్లి, కొత్తపల్లి,చౌటకుంటపల్లి, దిన్నెమీదపల్లి గ్రామాలు పూర్తిగా మునిగిపోతున్నా పునరావాసం గాని,నష్టపరిహారం గానీ చెల్లించలేదన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిపిఎం ఆధ్వర్యంలో పోరాడిన ఫలితంగా 107.46 కోట్ల పాయలు నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.అనేక పోరాటం ఫలితంగా దాదాపు 300 మంది రైతులకు నష్టపరిహారం7 కోట్లు రావాల్సి ఉండగా కేవలం 22 మంది రైతులకు 1.65 కోట్ల నష్టపరిహారంకూటమిప్రభుత్వంవిడుదల చెయ్యడం దుర్మార్గ మన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జోక్యం చేసుకుని మిగిలిన రైతులకు నష్టపరిహారంచెల్లించడంతో పాటు,పునరావాసం కల్పిం చాలని,భూమి లేని వ్యవసాయ కూలీలకు 5లక్షల పరిహారం చెల్లిం చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాసిత రైతులు రాజేష్ ,శ్రీనివాసులు, గంగరాజు,రెడ్డెప్ప,లక్ష్మిదేవి,రమణమ్మ, గణేష్,హరీష్ పాల్గొన్నారు.

# మైనారిటీలకు కార్పొరేషన్ రుణ సదుపాయం

**ఎంపీడీవో మోహన్ వెల్లడి**



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం2025-2026 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అన్నమయ్య జిల్లాలోని మైనారిటీస్ లబ్ధిదారులకు ముస్లింలు, ఎకనామిక్ సపోర్ట్ స్కీం (బ్యాంకబుల్ సబ్సిడీ పథకము) నాలుగు స్లాబ్ లో ఇవ్వడం జరుగును. మొదటి స్లాబ్ క్రింద కిరాణా షాప్, పాన్ షాప్, చికెన్ మటన్ షాప్, ఫ్రూట్స్ స్టాల్స్, కూరగాయలు అమ్మకం, ఎలక్ట్రికల్ రిపేర్స్, సైకిల్ షాప్ మొదలగు పథకాలు ఏర్పాటు చేసుకొనుటకు రూ.1.00 లక్ష వరకుబీ రెండవ స్లాబ్ క్రింద ఏసి ఫ్రిడ్జ్ రిపైర్స్‌వర్క్స్, ఆటోమొబైల్ స్పేర్స్ యూనిట్స్, బాటరీ సర్వీసింగ్ సేల్స్, సెల్ ఫోన్ రిపైర్స్ సేల్స్, ఫుట్ వేర్ షాప్స్ అవసరమైన మౌలిక సదుపాయాలు వర్కింగ్ కాపిటల్, ఫాషన్ డిజైన్, బ్యూటీ పార్లర్ మొదలగు పథకాలు ఏర్పాటు చేసుకొనుటకు రూ.3.00 లక్షలు వరకుబీ మూడవ స్లాబ్ క్రింద ఆటోమొబైల్ రంగం, రవాణ రంగం ఫాబ్రికేషన్ తదితర యూనిట్లుఏర్పాటు చేసుకొనుటకు రూ.5.00 లక్షల వరకు మరియు నాలుగవ స్లాబ్ క్రింద ఆటోమొబైల్ రంగం, జనరిక్ మెడికల్ దుకాణాలు ఫిట్ నెస్ సెంటర్లు ఏర్పాటు రూ.8.00 లక్షల వరకు ఋణ సదుపాయం కల్పించుటకై బ్యాంకుల ద్వారా సబ్సిడీ ఋణముల కొరకు ఆన్ లైన్ ద్వారా అర్హులైన మైనారిటీ అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరడమైనది. అని మోహన్ తెలియజేశారు అలాగే వారికి ఎలాంటి నిబంధనలు ఉండాలని ఈ విషయంపై కూడా ఆయన వివరణ ఇచ్చారు.మైనారిటీస్ వర్గాలకు (ముస్లింలు, భౌద్ధులు, జైనులు, సిక్కులు మరియు పార్శికులు) చెందిన వారైఅభ్యర్థి వయస్సు 21 -55 సంవత్సరముల లోపు ఉండాలి. అభ్యర్థి వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాలకు రూ. 1,50,000/- పట్టణ ప్రాంతాలకు రూ.2,00,000/- లలోపు ఉండాలి. అలాగేతెల్ల రేషన్ కార్డు (కుటుంబములో ఒకరికి మాత్రమే), ఆధార్ కార్డు తప్పనిసరి. మొత్తం లక్ష్యంలో 33.3% మహిళలకు అభ్యర్థి పాస్ పోర్ట్ సైజు ఫోటో -1.రవాణ పథకము క్రింద దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా జతపరచవలెను.అన్నమయ్య జిల్లా నందు అర్హత మరియు ఆసక్తి గల మైనారిటీస్ అభ్యర్థులు తమ దరఖాస్తులను 25-05-2025 లోపు ఆన్ లైన్ https://apobmms.apcfss.in నందు నమోదు చేసికొని సంబంధిత సర్టిఫికేట్లు జతపరచి చిట్వేలి మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని ఎంపీడీవో మోహన్ కోరారు

# జడ్పీ సీఈఓను కలిసిన ప్రతాప్ నాయుడు

**సిద్దవటం మేజర్ న్యూస్ :** సిద్దవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు జెడ్పి సీఈఓ ను మంగళవారం ఉదయం జడ్పీ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేయడం జరిగింది తుర్ర ప్రతాప్ నాయుడు మాట్లాడుతూ గ్రామపంచాయతీ డెవలప్మెంట్ కోసం పెద్దపల్లి గ్రామపంచాయతీ గ్రామాలలో రోడ్లు మంజూరు గురించి సీఈఓ ఓబులమ్మకు వివరించడం జరిగింది త్వరలో రోడ్లు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు పాల్గొన్నారు



## రైల్వే కోడూరు,ఓబులవారిపల్లె మండలంలో నాటు సారాపై ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడులు



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లె మండలం వైకోట గ్రామంలో అలాగే బుడు గుంటపల్లి గ్రామాలలో మంగళ వారం ఎక్సైజ్ అధికారులు దాడులు ముమ్మరంగా నిర్వహించారు. ఐదు బృందాలుగా ఏర్పడి ఏఈఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి జిల్లా ఎక్సైజ్ అధికారి మధుసూదన్ ఆధ్వర్యంలో జరిపిన ఈ దాడుల్లో నాటు సారాను తయారు చేస్తున్న ఐదుగురు ని అరెస్టు చేశామని తెలిపారు. కొంతమంది పారిపోయారని వారిని కూడా తొందర్లో పట్టుకొని అరెస్టు చేస్తామని అన్నారు. అక్కడ దొరికిన సారా ఊటను 810 లీటర్ల బెల్లంతో కూడినఊటనుధ్వంసం చేసినట్లు వారు అన్నారు. నాటు సారా తయారుదారులపై పిడి యాక్ట్ క్రింద కేసులను నమోదు చేశామని వారు తెలియజేశారు.

# యుద్ధసమయాల్లో ప్రజలను అప్రమత్తం చేయడానికే మాక్ డ్రిల్

– మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసులు నాయుడు వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** యుద్ధ సమయంలో భద్రతా చర్యలు చాలా అవసరమని ఇవి యుద్ధ సమయాలలో శత్రుదేశాల సైనిక చర్యలలో సాధారణ ప్రజల మీద తమ ప్రభావాన్ని మరియు నష్టాన్ని తగ్గించడానికి రూపొందించ బడ్డా యని మదనపల్లి డివిజన్ మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ చర్యలలో సైనిక ముందస్తు చర్యలు విపత్తు నిర్వహణ పౌరుల భద్రతా మరియు ఇతర రక్షణ చర్యలు ఉంటాయ న్నారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం చాలా ముఖ్యమని,రక్షణ గృహాలు అంటే బంకర్లు లాంటివి భద్రత కోసం అందించడం,మాస్ డ్రిల్ అంటే యుద్ధ సమయంలో ప్రజలకు భద్రత గురించి శిక్షణ ఇవ్వడం, జాగ్రత్తలు ప్రజలకు తెలియ జేయడం,శత్రువుల ప్రతిస్పందన అంచనాలు వేసి ప్రతి చర్యలు తీసుకోవడం,విపత్తు వలన ప్రజలకు జరిగే నష్టాలను తగ్గించే విధంగా సహాయక చర్యలు తీసు కోవాలన్నారు. ఒక రక్షణ వ్యవస్థగా ఉపయోగపడునని,మన శత్రు సైనికుల నుండి తలదాచుకొనుటకు ఉపయోగపడును తిరిగి మనము పోరాడడానికి కూడా ఉపయోగపడు నన్నారు. ఇవి తుపాకుల నుండి మిగతా ఆయుధాల నుండి మనల్ని రక్షిస్తాయని ,యుద్ధంలో శత్రువులను మభ్యపెట్టుట ఒక ఊహాత్మకమైన పద్ధతి అని,దీనిలో సైనికులు పరికరాలు తన చుట్టూ ఉన్న వాతావరణంతో కలిసి పోయేలా రూపొందించబడతా యన్నారు. వీటి ద్వారా మనము మనల్ని కాపాడుకుంటూ మన పరికరాలను కాపాడు కుంటూ శత్రువుల నిఘా గమనించి వారి మీద దాడి చేయ డానికిఉపయోగపడుతుందన్నారు. శత్రువుల ను మోసగించి,మభ్యపెట్టి నకిలీ వాహనాల తో శత్రువులను మోసగించి వారివారి దళాల ను వ్యూహాలను తారుమారు చేసి వారిని తప్పుదారి పట్టించడం,వారి ఊహలను తారు మారు చేయడం,శత్రువులు మన నీటి నందు విష ప్రయోగము చేయడం జరుగుతుందని వాటికి రక్షణ కల్పించాలని వెల్లడించారు.

# వైభవంగా విగ్రహాల ప్రతిష్ట ఉత్సవం

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం కొటాల పంచాయతీ పరసతోపు సమీపంలోని శ్రీ షిరిడి సాయి ఆలయంలో దేవతామూర్తుల విగ్రహాల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం కొటాలకు చెందిన ఆలయ ధర్మకర్త ఆలూరి మంజునాథ స్వామి ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతోంది. సోమవారం గ్రామంలో మహాశివుడు, పార్వతి, విగ్నేశ్వరుడు, నందీశ్వరుడు, ఆంజనేయ స్వామి విగ్రహాలను కొటాల పురవీధులలో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. పూర్వం మా పెద్దలు నిర్మించిన పురాతన విరూపాక్షమ్మ ఆలయం తోపాటు నేడు ఈ దేవత విగ్రహాల ప్రాణ ప్రతిష్ట చేసే అదృష్టం నాకు తక్కడం పూర్వజన్మ సుకృతంగా మంజునాథ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా విగ్రహాలకు ధర్మకర్త మంజునాథ స్వామి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించారు. ఈ విగ్రహాలను నేడు గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించి రేపు విగ్రహాల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ ఊరేగింపులో బత్తిని గారి పల్లెకు చెందిన కుమార్ నాయుడు బృందం చేసిన పిల్లనగ్రోవి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా భక్తులు కార్యక్రమానికి హాజరైన వారికి తాగునీరు, చల్లని పానీయాలు, భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త చంద్రకళ, స్టోర్ డీలర్ నరసింహులు, ముంతల సుధాకర్, స్థానిక భక్తులు పాల్గొన్నారు.



# 13 మైనార్టీ సబ్సిడీ రుణాలు...

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని అర్హులైన మైనార్టీ లబ్ధిదారు లకు రాష్ట్ర ప్రభుత్వం 13 మైనారిటీ సబ్సిడీ రుణాలు మంజూరు అయినట్లు ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తంబళ్లపల్లె ఇండియన్ బ్యాంక్ పరిధిలో నాలుగు యూనిట్లు కోసువారిపల్లి ఇండియన్ బ్యాంక్ పరిధిలో నాలుగు యూనిట్లు, తంబళ్లపల్లి ఎస్బిఐ బ్యాంకు పరిధిలో ఐదు యూనిట్లు కేటాయించినట్లు తెలిపారు. 1వ స్లాట్‌లో తంబళ్లపల్లె ఇండి యన్ బ్యాంక్‌లో మూడు యూనిట్లలో ఒక్క యూనిట్కు 3 లక్షలు, ఇందులో ప్రభుత్వ సబ్సిడీ రూ1.50, లక్ష బ్యాంకు రుణం రూ 1.50, కోసువారిపల్లె ఇండియన్ బ్యాంక్ లో 3 యూనిట్లకు యూనిట్కు రూ 3 లక్షలు, ప్రభుత్వ సబ్సిడీ 1.50, బ్యాంకు రుణం రూ 1.50, తంబళ్లపల్లె ఎస్బిఐ లో 4 యూనిట్లు యూనిట్కు ప్రభుత్వ సబ్సిడీ రూ2 లక్షలు బ్యాంకు రుణం రూ 2 లక్షలు, 2వ స్లాట్ లో తంబళ్లపల్లి ఇండియన్ బ్యాంక్ లో ఒక్క రుణానికి రూ 2.50 లక్షలు ,ప్రభుత్వ సబ్సిడీ రూ 1.25 లక్షలు, బ్యాంకు రుణం రూ 1.25 లక్షలు,కోసువారి పల్లి ఇండియన్ బ్యాంకు ఒక్క రుణానికి రూ 2.50 లక్షలు, ప్రభుత్వ సబ్సిడీ రూ 1.25 లక్షలు, బ్యాంకు రుణం రూ 1.25 లక్షలు ,తంబళ్లపల్లె ఎస్బిఐ బ్యాంక్ ఒక్క రుణానికి రూ 4 లక్షలు, ప్రభుత్వ సబ్సిడీ రూ 2 లక్షలు, బ్యాంకు రుణం రూ 2 లక్షలు, 3వ స్లాట్‌లో తంబళ్లపల్లి ఎస్బిఐ బ్యాంక్ ఒక్క రుణానికి రూ 4 లక్షలు ప్రభుత్వ సబ్సిడీ రూ2 లక్షలు బ్యాంకు రుణం రూ 2 లక్షలుగా కేటా యింపులు జరిగాయని అర్హులైన లబ్ధిదారులు సంబంధిత బ్యాంకులలో ఖాతాదారులుగా ఉన్న లబ్ధిదారులు యూనిట్ల వివరాలు , సంబంధిత సర్టిఫికెట్ల వివరాల కోసం ఎంపీడీవో కార్యాలయ అధికారుల సూచన లతో ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.



## వీడు పిల్లాడు కాదు చిచ్చర పిడుగు-పిల్లనగ్రోవి నాట్యంతో జనాలు ఫిదా



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** బుడిబుడి నడకలు నేర్చుకునే స్థాయిలోనే ఓ చిన్నారి మన పూర్వీకుల సాంప్రదాయ పిల్లనగ్రోవి నృత్యంతో చిచ్చర పిడుగులా విజృంభిస్తూ ప్రేక్షకులను ఫిదా చేస్తున్నాడు. సోమవారం కొటాల దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలోబత్తినిగారిపల్లెకు చెందిన తిప్పినాయుడు కుమారుడు మల్లికార్జున నాయుడు (6) కుమార్ నాయుడు పిల్లనగ్రోవి బృందంతో పోటీపడి నృత్యం చేయడం కొటాల ప్రజలు ముక్కున వేలేసుకుని మంత్ర ముగ్దులైచూస్తూఉండిపోయారు. ఆ చిన్నారి పిల్లనగ్రోవి నృత్యానికి ఫిదా అయినా కొటాల గ్రామస్తులు దుశ్యాలువ, పూల మాలలతో సత్కరించి నగదు బహుమతి అందించారు. మన హైందవ సంస్కృతి మరుగున పడకుండా పురాతన కళలకు జీవం పోస్తున్న కళాకారులతోపాటు చిన్నారి మల్లికార్జున నాయుడును ప్రజలు ప్రశంసలతో కొనియాడారు.

# శివాలయం ప్రహరీ నిర్మాణానికి విరాళం

ధన్యవాదాలు తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండలం ముడుంపాడు గ్రామం కురవపల్లెలోని శివాలయం ప్రహరీ గోడ నిర్మాణం కోసం 306648 /- రూపాయలు ప్రముఖ ఎన్నారై దేవ పుట్ల సతీష్ కుమార్ రెడ్డి విరాళంగా ఇచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తున్నటువంటి దేవపట్ల సతీష్ కుమార్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు, దేవుని కృప వారిపై ఉండాలని ప్రార్థిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## రాఘవరాజపురంలో పిడుగుపాటు, దగ్ధమైన టెంకాయ చెట్టు

– భయాందోళనలతో గ్రామ ప్రజలు



**రైల్వేకోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని రాఘవ రాజుపురంలో మంగళవారం సాయంత్రం ఆకస్మికింగా వీచిన పెనుగాలులకు భారీ వర్షానికి ఒక్కసారిగా రాఘవ రాజుపురం లోని టెంకాయ చెట్టుపై పిడుగు పడటంతో టెంకాయ చెట్టు దగ్ధమైంది. ముఖ్యంగా రైల్వే కోడూరులో ఒక్కసారిగా సాయంకాలం నుండి ఉరుములు మెరుపులతో రైల్వే కోడూరుపట్టణందదదలాడింది. ముఖ్యంగా పట్టణంలోని ప్రజలు ఎక్కడ పిడుగులు పడతాయో అన్న అనుమానంతో ఎవరే గాని బయట ప్రాంతానికి రాకుండా ఇండ్లలోని తలదాచుకున్నారు. అత్యంత భయంకరంగా వీచిన పెనుగాలులకు అరటి మామిడి పంటలకుభారీగా నష్టం వాటిల్లినట్లు రైతులు ఆవేదనకు గురయ్యారు. అదే విధంగా మండలంలో వీచిన గాలులకు ఎంతో మంది వ్యవసాయ రైతులు ఆశలు పెట్టుకున్నా మామిడి అరటి నేలమట్టం అవడంతో రైతుల ఆశలు అడియాసలుగా మిగిలిపోయాయి.

## జోరుగా కిషోరీ వికాసం వేసవి శిక్షణ శిబిరం



**పుల్లంపేట, మేజర్ న్యూస్:** కిషోర్ బాలికల వేసవి శిక్షణ శిబిరం పుల్లంపేట మండలంలో జోరుగా కొనసాగుతుంది. మే 2 నుండి జూన్ 10 వరకు జరిగే ఈ వేసవి శిక్షణ శిబిరంలో 11 నుండి 14 సంవత్సరాల బాలి కలతో పాటు 15 నుండి 18 సంవత్సరాల బాలికలు ఒకరినొకరు పరిచయం చేసు కొనుట, బాలికలకు రక్షణ కవచమైన ఫోక్ష చట్టం గురించి అవగాహన కల్పించడం, ఆడపిల్లలకు విద్య ఎంత అవసరమో స్పష్టంగా తెలియజేయడం, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి వివరించడం, సైబర్ నేరాలు ఆన్లైన్ భద్రత గురించి అవగాహన కల్పించడం, ఆడపిల్లల పట్ల లింగ వివక్షత, అసమానతలపైఅవగాహన కల్పించడం, శక్తి యాప్ గురించి ఉపయోగాల గురించి అవ గాహన కల్పించడం, క్రీడలు , శారీరక వ్యా యామంవ్యాయామాలగురించి అవగా హన కల్పిస్తూభవిష్యత్తులోఎదురయ్యే సవాల ను ఎలాఎదుర్కోవాలోచెప్పేందుకువేసవి శిక్షణ ని ర్వహిస్తున్నట్లు అంగన్వాడీలు తెలియజేశారు.





